రాష్ట్రంలో హిట్లర్ పరిపాలనకు వ్యతిరేకంగా

ప్రజా ఉద్యమాలకు సిద్ధంకండి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు

విశాలాంధ్ర -తిరుపతి : రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కావాలని జగన్మోహన్ రెడ్డి 2017 2018 లో పెద్ద ఎత్తున ప్రగల్ బాల్ పలికాడు పార్లమెంట్లో ప్రత్యేక హెూదా కోసం ఐదు మంది ఎంపీలు ద్వారా రాజీనామా చేశారు ఆనాటి జగన్మోహన్ రెడ్డి వైకరి అలా ఉండింది.నేడు నేను అధికారకు వచ్చిన వెంటనే ప్రత్యేక హెూదా సాధిస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ఆ మాటే ఎత్తలేదు ప్రత్యేక హెూదా విశాఖ కోసం రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ కోసం పోలవరం డ్యాం నిధులు కోసం రాష్ట్ర యువజన చట్టంలో ఉన్న అన్ని అంశాలను పరిష్కరించాలని ఈనెల 20వ తారీఖున హిందూపురం నుండి ఫిబ్రవరి 4 వరకు జరిగే బస్సు యాత్రకు పర్మిషన్ ఇయమంటే పర్మిషన్ లేకుండా రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి మొండి వైఖరి అలంపిస్తామన్నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారకు వచ్చిన పాటు మరొక మాట పాడుతున్నాడు విద్యార్థి యువజన సంఘాలు బస్సు యాత్రకు పర్మిషన్ ఇవ్వాలని డీజీపీకి లెటర్ పెట్టినా పర్మిషన్ ఇవ్వలేదు తీరా విద్యార్థి సంఘాలు హైకోర్టులో పిటిషన్ చేయడం జరిగింది హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి మూడు రోజుల లోపల విద్యార్థి వివిధ సంఘాలకు పర్మిషన్ ఇచ్చి కోర్టుకి తెలియజేయమని చెప్పి ఈరోజు హైకోర్టు ప్రభుత్వానికి చెప్పింది. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని విద్యార్థి యువజన సంఘాలు చేస్తున్న బస్సు యాత్రను జయప్రదం చేయడానికి పర్మిషన్ ఇచ్చి గౌరవాన్ని కాపాడుకుంటుందని ఆశిస్తున్న పర్మిషన్ లేకపోతే విద్యార్థి యువజన సంఘాలతో పెట్టుకున్న ప్రభుత్వాలు ఇప్పటివరకు ఏ ప్రభుత్వము మనవడా లేదు జగన్మోహన్ రెడ్డి కూడా విద్యార్థి యువజన సంఘాలు తగిన బుద్ధి చెప్తాయని హెచ్చరించారు.

ఏకలవ్య పాఠశాల ప్రారంభానికి కృషి చేస్తాం

- ఆర్ డి ఓ కిరణ్ కుమార్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: కేంద్ర ప్రభుత్వం నిధులతో గిరిజన విద్యార్థుల అభివృద్ధికి ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల నిర్మాణం పనులపై పూర్తి చేసి విద్యార్థులకు భవనం అప్పగించే విధంగా కృషి చేస్తానంటూ సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్ కుమార్ అన్నారు మండలంలోని కనమనంబెడు గ్రామంలో నూతనముగా నిర్మిస్తున్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలను గురువారం ఆర్డిఓ పరిశీలించారు. భవనం నిర్మాణం పనులపై ఆరా తీశారు విద్యార్థుల సౌకర్యం కోసం భవనాన్ని అప్పగించకపోవడంపై సమస్య ఏమిటని అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని విషయాలపై క్షుణ్ణంగా ఏకలవ్య పాఠశాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల హంగులు సౌకర్యాలలో ఏర్పాటులో భాగమైన విద్యుత్ సదుపాయం కల్పించలేదని వారు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు, అన్ని విషయాలు తెలుసుకున్న ఆర్డీవో జిల్లాస్థాయి అధికారుల దృష్టికి విద్యార్థుల పడుతున్న ఇబ్బందులను తీసుకువెళ్లి పాఠశాల భవనాన్ని ఏకలవ్య అధికారులకు అప్పగించేలా కృషి చేస్తానని వెల్లడించారు. ఈయన వెంట తహసిల్దార్ చంద్రశేఖర్ నాయుడు ,ఎంపీడీవో త్రివిక్రమ్ రావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

విలక్షణ పరిశోధనలకే సిఎస్ఐఆర్ ప్రాధాన్యం

-డాక్టర్ సరళ బాలచంద్రన్

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: సమాజ అవసరాలకు ఉపయోగపడే విలక్షణమైన పరిశోధనలకే న్యూఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) ప్రాధాన్య ఇస్తుందని ఆ సంస్థ చీఫ్ సైంటిస్ట్ అండ్ రిక్రూట్మెంట్ హెడ్ డాక్టర్ సరళ బాలచంద్రన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె గురువారం శ్రీ వెంకటేశ్వర విద్యాలయంలోని రసాయన శాస్త్ర విభాగాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెను అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ సరళ బాలచంద్రన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సిఎస్ఐఆర్ కు అనుబంధంగా శాస్త్ర, విజ్ఞాన విభాగాలలో 35 ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రయోగశాలలు ఉన్నాయన్నారు వీటన్నింటిలో దేశ రక్షణ, ఔషధ, జీవవైవిధ్య రంగాలకు సంబంధించిన పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. యువ శాస్త్రవేత్తలు, పరిశోధకులు విలక్షణమైన పరిశోధనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి ఆచార్య పద్మావతి, అధ్యాపకులు సురేష్ రెడ్డి, వైవి రామిరెడ్డి, మాధవి, మధుసూదన్ రెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సగటు కూలీ రూ.257 వచ్చే విధంగా పని చేయండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఉపాధి హామీ పథకంలో రోజుకు సగటు కూలీ రూ.257లు వచ్చే విధంగా పని చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాస ప్రసాద్ కోరారు. తొట్టంబేడు మండలం తాటిపర్తి పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రజలు ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించాలనే ప్రధాన ఆశయంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకం అమల్లోకి తెచ్చిందన్నారు. ఉపాధి పనులు చేసే కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. వారి రోజు కూలీ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా కూలీలకు పలు సూచనలు చేశారు. ఈయన వెంట ఏపీడీ ప్రేమ్ కుమార్, ఏపీవో సుజాత, సాంకేతి సహాయకులు శ్యాంప్రసాద్, మునిబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ గురునాథం తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ అంటే అంత అలుసా

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల కేంద్రం బీడీ కాలనీలో ఉన్నటువంటి జగనన్న కాలనీలో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఇదీ. నివాస గృహానికి కనీసం రెండు అడుగులు కూడా మధ్య దూరం లేకుండా విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేస్తున్నారు. ఆది నుంచి లబ్ధిదారులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నా... అధికారులు కానీ కాంట్రాక్టర్లు కానీ పట్టించుకోవడం లేదు . ఈ విషయమై సంబంధిత అధికారిని వివరణ కోరగా అబ్బే అదేం లేదు సార్ అక్కడ ఎవరు నివాసాలు ఉంటారు ఏదో చేయాలనే ఉద్దేశంతో చేస్తున్నాం అంతే అని సమాధానం ఇవ్వడం విడ్డూరంగా ఉంది. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

పార్టీ కార్యాలయానికి భూమి పూజ చేసిన నేదురు మల్లి

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా పార్టీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరీ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి బుధవారం వెంకటగిరి లోని నేదురుమల్లి బంగ్లా ఆవరణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయముకు నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటగిరి ఎస్ వి బీసీ చైర్మన్ ఎమ్మెల్యే డాక్టర్ సాయి కృష్ణ యా చంద్ర మొదటి టెంకాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలలు లోపల కార్యాలయ నిర్మాణ పనులను పూర్తి చేసి అతిరథ మహారథుల మధ్య ప్రారంభోత్సవం వైభవంగా జరిపిస్తామని తెలిపారు భూమి పూజకు ఎక్కువ సమయం లేనందువలన జిల్లాలోని ఇతర నాయకులను పిలవలేకపోయామని ప్రారంభోత్సవం రోజున ఈ లోటును తీరుస్తామని తెలిపారు నూతన కార్యాలయం నుండే అన్ని పనులు జరుగుతాయని తెలిపారు సమన్వయకర్తగా అందరిని కలుపు పోతామని వైసిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వైసిపి నాయకులను ఏకతాటిపై తీసుకొని వస్తామని మరొక్కసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడం తథ్యమని తెలిపారు మరియు నాయుకులు, కార్యకర్తలు, నేదురుమల్లి అభిమానులు పాల్గొన్నారు.

పొణకాను కలిసిన చెన్నూరు వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలంలోని చెన్నూరు, తిప్పవరప్పాడు గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్పర్సన్ పొణకా దేవసేనమ్మను గురువారం గూడూరులోని కరణాల వీధిలో ఉన్న వీ. శివకుమార్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. దేవసేనమ్మను ఘనంగా సన్మానించారు. సంక్రాంతి సందర్భంగా నాయకులు తెచ్చిన కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేయాలని ఆమె వారికి సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్పర్సన్ పోణకా దేవసేనమ్మను కలిసిన వారిలో ఏఎంసీ డైరెక్టర్ దేగపూడి కృష్ణారెడ్డి, చెన్నూరు మాజీసర్పంచ్ తోడేటి శివకుమార్, యాదవ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పడ్డాల గోపాల్ యాదవ్, దేగపూడి వేణు రెడ్డి, హరి రెడ్డి, జ్వాలా మోహన్, గుర్రాల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఉచితంగా మంజూరు చేయాలి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ . రామానాయుడు డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇల్లు లేని నిరుపేదలకు 32 లక్షల ఇళ్లు మంజూరు చేయడం అభినందనీయమని ఆ ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ పోరాట బాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు గురువారం తిరుపతి కార్పొరేషన్ మూడవ డివిజన్లో లెనిన్ నగర్ , పార్వతీపురం ,గరుడాద్రి నగర్, ప్రగతి నగర్ కాలనీలలో బాడిగిల్లల్లో ఉంటున్న జగనన్న లబ్ధిదారులతో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు గ్రామీణ ప్రాంతాల వారికి ఒకటిన్నర సెంటు , పట్టణ ప్రాంతాల వారికి ఒక సెంటు ఇచ్చారు మంచిదే అయినా ఇదీ సరిపోదు గ్రామీణ ప్రాంతాల వారికి మూడు సెంట్లు ఇవ్వాలని పట్టణ ప్రాంతాల్లో వారికి రెండు సెంట్లు ఇవ్వాలని సిపిఐ పోరాటం చేస్తున్నదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఇండ్ల స్థలాలకు ఇళ్ల నిర్మాణం కొరకు 1,80,000 రూపాయలు మంజూరు చేసిందని అది కేవలం బేస్ మట్టం వేసుకోవడానికి సరిపోతుందని ఇంటి నిర్మాణం పూర్తికానందు వల్ల ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేరళ ప్రభుత్వం 4 80000 మంజూరు చేసిందని అదే తరహాలో ఈ రాష్ట్రంలో నిరుపేదలకు ఐదు లక్షల మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ నిరుపేదల ఇళ్ల స్థలాల నిర్మాణం కోసం ఐదు లక్షల ఇవ్వాలని కోరుతూ ఫిబ్రవరి 6 వ తారీఖున తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో జగనన్న ఇళ్ల స్థలాల లబ్ధిదారులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్య లు చిన్నం పెంచలయ్య నగర కార్యదర్శి జిల్లా విశ్వనాధ్ నగర కార్యవర్గ సభ్యులు ఎం రామకృష్ణ బి నదియా

ఎస్ మంజుల శాఖ కార్యదర్శి ఎం ఆర్ బాబు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జింక నాగరాజు సహాయ కార్యదర్శి దప్పుసూరి తదిత రులు పాల్గొన్నారు.

22న జల్లికట్టు నిర్వహిస్తాం: గ్రామస్తుల ప్రకటన

చిన్న రామాపురంలో జల్లి కట్టును అడ్డుకున్న పోలీసులు ఆగిన జల్లికట్టు

విశాలాంధ్ర- చంద్రగిరి: చంద్రగిరి మండలం, చిన్నరామాపురంలో ఇవాళ జరగాల్సిన జల్లికట్టును పోలీసులు అడ్డుకున్నారు. ఆంక్షలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు పోలీసులు.. స్థానికుల కథన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.చంద్రగిరి మండలం చిన్న రామాపురం గ్రామంలో జల్లికట్టు నిర్వహిస్తామని గ్రామస్తుల ప్రకటన చేశారు. పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చే క్రమంలో వారిని అడ్డుకున్నారు. చిన్నరామాపురంలో పశువుల పండుగ ను పోలీసులు అడ్డుకోవడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. నిన్నటి నుంచి ఏర్పాట్లు చేయకుండా గ్రామంలో పోలీసులు భారీగా పరహా కాస్తున్నారని అన్నారు. ఏటా జరుపుకుంటున్న సంప్రదాయ పండగ అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు గ్రామస్తులు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఆదివారం పండుగ నిర్వహించి తీరుతామని స్పష్టం చేశారు గ్రామస్తులు. అయితే ఆదివారం పండుగ జరుగుతుందా లేదా అన్న విషయం తెలియాల్సి ఉంది. పోలీసులు చిన్నరామాపురంలో జల్లికట్టును అడ్డుకోవడం పై గ్రామస్తులు తీవ్రంగా మండిపడుతున్నారు. నియోజకవర్గంలోని రామచంద్రపురం చంద్రగిరి మండలాల్లో పలు గ్రామాల్లో జల్లికట్టు నిర్వహించిన పట్టించుకోని పోలీసులు మా గ్రామంలో ఎందుకు అడ్డుకుంటారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జల్లికట్టును అడ్డుకుంటున్నామని తెలుపుతున్నారు. అయితే గ్రామస్తులు మాత్రం ఆదివారం నిర్వహిస్తామని ప్రకటన చేస్తున్నారు. ఎలా జరుగుతుందో వేచి చూడాలి మరి.

వేద విశ్వవిద్యాలయంలో ఆగమాలు లోకహితంపై సదస్సు

విశాలాంధ్ర -తిరుపతి ఎస్వీయూ : శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో రెండు రోజులపాటు జరుగ నున్న జాతీయ ఆగమ సదస్సు గురువారం ప్రారంభమైంది. ఆగమ విభాగాధ్యక్షులు సదస్సు కన్వీనర్ డాక్టర్ టీ. బ్రహ్మాచార్యులు సదస్సు యొక్క లక్ష్యమును వివరించారు.అనంతరం మద్రాసు సంస్కృత కళాశాల ఆచార్యులు అరుణసుందరశివాచార్య మాట్లాడుతూ ఆలయాలు భారత సనాతన సాంప్రదాయ వారసత్వ సంపద అన్నారు. ప్రాముఖ్య పురాతన ఆలయాలు ఎలా జీర్ణోద్ధారణ చేయాలి, విమాన గోపురందోషమైతే ఎలా నిస్కృతి చేయాలి, బింబము దోషమైతే ఎటువంటి పరిచర్య చేయాలి అనే వివ రాలు వైఖానస,,పాంచరాత్ర, శైవాగములలో ఎలా ఉన్నదో తెలిపారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యా లయం కులపతి ఆచార్య జీఎస్సార్ కృష్ణమూర్తి మాట్లాడుతూ , ఆగమ, శిల్ప, సంగీత, నృత్య, సాహిత్య, జ్యోతిష్య,వాస్తు ,యోగ శాస్త్రముల సమాహారమే దేవాలయం అన్నారు. లోకహితం కోసం ఆగమంలో అనేక విషయాలు చెప్పారని, అటువంటి ఆగమశాస్త్రము ఆలయ శిల్పకళా శోభితముగా ప్రాకార సహితముగా నిర్మించాలన్నారు . అలా నిర్మితమైన ఆలయంలో దోషము ఏర్పడిన , నవీకరణ చేయాల్సిన అవసరం ఏర్పడిన బాలాలయమును ఆచరించాలని ఆయన చెప్పారు. అటువంటి బాలాలయ ప్రక్రియ పై జాతీయ సదస్సు నిర్వహించడం గొప్ప విషయమన్నారు.వేద విశ్వవిద్యాలయ కులపతి ఆచార్య.రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ ఆగమాల్లో ఆలయ సంబంధ విషయాలన్నీ సమగ్ర ంగా చెప్పారని తెలిపారు . దేశంలోని అనేక రాష్ట్రాల నుండి పండితులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. ఎ.వి,రాధేశ్యాం కోఆర్డినేటర్స్ డా. రాజేష్ కుమార్ డా.నీలకంఠం శివాచార్య డా. జి రామకృష్ణ చార్యులు ఎఫ్ఓ అంజి రెడ్డి పాల్గొన్నారు .

సమస్యల పరిష్కారానికి కృషి: డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ

విశాలాంధ్ర - గూడూరు : క్షేత్రస్థాయిలో ప్రజలకు వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలపై డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించేందుకు కృషి చేస్తామని గూడూరు డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ హనుమంతరావు వెల్లడించారు.గురువారం గూడూరు రెండో పట్టణ పరిధిలోని అర్బన్ హెల్త్ సెంటర్లో డివిజన్ స్థాయి ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు, సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్పత్రుల వారీగా సిబ్బందితో చర్చిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు క్షేత్రస్థాయిలో అందుతున్నాయో లేదో తెలుసుకునేందుకు డివిజన్ ల వారిగా సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విలేజ్ క్లినిక్ కార్యక్రమం డివిజన్ లో సిబ్బంది చక్కగా నిర్వహిస్తున్నారన్నారు. అలాగే ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో వైద్యులు, సిబ్బంది. పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి గ్రామోత్సవం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సొసైటీలో వెలసి ఉన్న శ్రీ నారాయణమ్మ పేరంటాలు దేవస్థానంలో ఏడాది పండుగ సందర్భంగా అమ్మవారి గ్రామోత్సవం గురువారం పట్టణ పురవీధుల్లో వైభవంగా సాగింది. వలు రకాల పుష్పాలతో అమ్మవారిని విశేషంగా అలంకరించి మంగళ వాయిద్యాలు, తెనాలి బ్యాండ్ తో అమ్మవారి గ్రామోత్సవం ఘనంగా జరిగింది. భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మున్సిపల్ కార్యాలయంలో వేమన జయంతి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం కమిషనర్ తోట సాయినాథ్ ఆధ్వర్యంలో మహాకవి యోగి వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశ్వదాభిరామ వినురవేమ అనేమాట వినని తెలుగు వారు ఉండరన్నారు. వానకు తడవని వారు, ఒక వేమన పద్యం కూడా రాని తెలుగువారు ఉండరనేది లోకోక్తి అన్నారు. ఆ మహాకవికి రాష్ట్ర ప్రభుత్వం సముచిత గౌరవం కల్పించిందన్నారు. యోగివేమన జయంతిని రాష్ట్ర వేడుకగా ప్రతి సంవత్సరం జనవరి 19న అధికారికంగా నిర్వహించాలని గతనెలలో జీఓ నెంబర్ 164ను విడుదల చేసిందన్నారు. యోగి వేమన జయంతిని గూడూరు పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ యోగివేమన పద్యాలను అర్థం చేసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

సన్న చిన్నకారు రైతుల అభివృద్ధికి కృషి చేయాలి

- ఐసీఐసీఐ ఫౌండేషన్ ప్రతినిధులకు ఎమ్మెల్యే సూచన

విశాలాంధ్ర - గూడూరు : నియోజకవర్గ పరిధిలోని సన్న, చిన్నకారు రైతుల అభివృద్ధికి కృషి చేయాలనిఐసీఐసీఐ ఫౌండేషన్ ప్రతినిధులకు ఎమ్మెల్యే సూచించారు. గూడూరు ఎమ్మెల్యే నివాసంలో నెల్లూరు, తిరుపతి జిల్లాల ఐసిఐసిఐ ఫౌండేషన్ డెవలప్మెంట్ ఆఫీసర్ కే. శ్రీనివాసులు గూడూరు ఎమ్మె ల్యేని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. రైతులకు ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను ఎమ్మెల్యే అభినందించారు. గూడూరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో రైతులకు అవసర మైన ఇరిగేషన్ పనులు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐసిఐసిఐ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ డి. శిరీషతో ఫోన్ లో మాట్లాడి ప్రతిపాదనలు పంపారు. గూడూరు మండలం తిప్పవరప్పాడులో 500 ఎకరాలకు పైగా ఉన్న సుమారు 400 మంది చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనం చేకూర్చే కల్వర్టు పనులను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిప్పవరపాడు నాయకులు దేగపుడి కృష్ణ రెడ్డి సోదరులు, సన్నిబోయిన మహేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గూటికి మాజీ ఎమ్మెల్యే సత్రవాడ మునిరామయ్య

ఆయన వెంటే తనయుడు సత్రవాడ ప్రవీణ్ కూడా

ఫలించిన బొజ్జల బృందమ్మ చర్చలు - త్వరలో చేరికకు ముహూర్తం ఖరారు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు సత్రవాడ మునిరామయ్య, ఆయన తనయుడు... వైసీపీ రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి, చిత్తూరు పార్లమెంటు బూత్ కమిటీ ఇన్ ఛార్జి సత్రవాడ ప్రవీణ్ తెలుగుదేశం పార్టీ గూటికి చేరనున్నారు. దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ గురువారం రెండన్నర గంటలకు పైగా జరిపిన చర్చలు ఫలించాయి. తెలుగుదేశం పార్టీలోకి చేరడానికి తండ్రీ కుమారు లు సానుకూ లంగా స్పందించడంతో త్వరలో ముహూర్తం ఖరారు చేయనున్నారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి త్వరలో అధిష్టానంతో చర్చించి మునిరామయ్య చేరికకు ముహూర్తం ఖరారు చేస్తారు. సత్రవాడ మునిరామయ్య శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బలమైన వన్నెకుల (పల్లె రెడ్డి) సామాజిక వర్గానికి చెందిన వారు. ఈ కులానికి చెందిన వారు శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండ లాల్లో అత్యధికంగా ఉన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా గెలుపు, ఓటమిని శాసించే స్థాయిలో ఈ సామాజిక వర్గం ఉంది. సత్రవాడ మునిరామయ్య 1985లో జరిగిన ఎన్నికల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దాదాపు రెండన్నర ఏళ్ల పాటు శాసనసభ్యులుగా కొనసాగారు. ఆ తరువాత రాజకీయ సమీకరణలు మారడంతో మునిరామయ్య కొంతకాలం పాటు క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. అయితే కొంతకాలం తరువాత కుమారుడు సత్రవాడ ప్రవీణ్ వైసీపీలో చేరడంతో మునిరామయ్య కూడా అదే పార్టీలో చేరారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదనరెడ్డి విజయానికి ఎంతో కృషి చేశారు. మునిరామయ్య కుటుంబం ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డితో చాలా సన్నిహితంగా ఉంటోంది. ఈ నేపథ్యంలోనే సత్రవాడ ప్రవీణ్ కు వైసీపీ రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి పదవితో పాటు...చిత్తూరు పార్లమెంటు బూత్ కమిటీ ఇన్ ఛార్జి బాధ్య తలు అప్పగించారు. సత్రవాడ ప్రవీణ్ వైసీపీ కోసం ఎంతో క్రియాశీలకంగా పని చేశారు. అయితే ఏ కారణంగానో ఎన్నికల తరువాత శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి వీరి కుటుంబాన్ని పట్టించుకోవడం మానేశారు. మాజీ ఎమ్మెల్యే సత్రవాడ మునిరామయ్యను కానీ... ఆయన కుమారుడు సత్రవాడ ప్రవీణ్ ను కానీ పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదు. సత్ర వాడ ప్రవీణ్‌కు నామినేటెడ్ పోస్టులు కూడా రాకుండా అడ్డుకుంటున్నారు. వారి అనుచరులకు కూడా అధికారులు ఏ పని చేయకుండా చేశారు. నియోజకవర్గంలో ఎంతో బలమైన సామాజివ వర్గానికి చెంది... మాజీ ఎమ్మెల్యే అయినప్పటికీ... స్థానిక నేతలు తగిన ప్రాధాన్యత ఇవ్వక పోవడ ంతో సత్రవాడ కుటుంబం తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. స్థానిక నేతలు చేసే అవమానం భరించ లేక మౌనం పాటిస్తూ వచ్చారు. ఇలా ఉండటంతో వారి అనుచరుల నుంచి ఒత్తిడి పెరిగింది. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అనుచరుల కోసం ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అనుచరుల ఒత్తిడితో వీరి కుటుంబ ఆలోచనలో పడింది. తగిన సయయంలో సరైన నిర్ణ యం తీసుకోవాలని వేచి చూశారు. వైసీపీ నేతల తీరు కారణంగా తీవ్ర అసంతృప్తిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే సత్రవాడ మునిరామయ్య, ఆయన తనయులు సత్రవాడ ప్రవీణ్ ను గురువారం దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ స్వయంగా వారి ఇంటికి వెళ్లి మాట్లా డారు. వీరి మధ్య దాదాపు రెండన్నర గంటలు చర్చలు జరిగాయి. తెలుగుదేశం పార్టీలో చేరితే సత్రవాడ ప్రవీణ్ కు మంచి ప్రాధాన్యత ఇస్తామని బొజ్జల బృందమ్మ హామీ ఇచ్చారు. సుదీర్ఘ చర్చల అనంతరం మాజీ ఎమ్మెల్యే సత్రవాడ మునిరామయ్య, ఆయన తనయులు సత్రవాడ ప్రవీణ్ తెలుగుదేశం పార్టీలో చేరడానికి సానుకూలంగా స్పందించారు. తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి త్వరలో వచ్చి చర్చిస్తారని బొజ్జల బృందమ్మ వారికి తెలియచేసింది. ఆ తరువాత చేరికకు ముహూర్తం ఖరారు చేసుకోవాలని సూచించారు. ఇందుకు వారు కూడా సానుకూలంగా స్పందించారు. టీడీపీలో చేరికపై వీరు కూడా త్వరలోనే ప్రకటన చేసే అవకాశం ఉంది. కాగా బొజ్జల బృందమ్మ నేరుగా సత్రవాడ మునిరామయ్య ఇంటికి వెళ్లి చర్చించడం... వార టీడీపీలో చేరడానికి సానుకూలంగా స్పందించడంతో శ్రీకాళహస్తిలో ఈ విషయం హాట్ టాపిక్ గా మారింది. వీరి రాకతో శ్రీకాళహస్తిలో రాజకీయ సమీకరణలు మారతా యని... వైసీపీకి కూడా పెద్ద ఎదురు దెబ్బ అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. వీరే కాకుండా మరికొంత మంది కీలక నేతలు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరడానికి సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. టీడీపీలోకి వలసలు పెరుగుతుండటంతో ఆ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బొల్లినేని జగన్నాథంనాయుని దాతృత్వం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి మాజీ సర్పంచ్, ప్రముఖ సంఘ సేవకులు బొల్లినేని జగన్నాథంనాయుడు మరోసారి తన దాతృత్వం చాటుకున్నారు. తొట్టంబేడు మండలంలోని కారాకొల్లు పంచాయతీ శ్రీ కృష్ణాపురం ఎస్సీ కాలనీకి చెందిన వెల్డింగ్ పని చేసే మొగరాల నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న జెకే స్టీల్స్ అధినేత బొల్లినేని జగన్నాథం నాయుడు గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. నాగరాజు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకు న్నారు. అనంతరం నాగరాజు కుటుంబ సభ్యులకు తన వంతు సాయంగా రూ.10 వేలు అందజేశారు.

ఘనంగా ముగిసిన కెఆర్‌పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర - తిరుపతి: వెంకటగిరిలో కె ఆర్ పి ఆర్ ట్రస్టు ద్వారా ప్రతి సంక్రాంతికి నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ గురువారం సాయంత్రం ముగిసింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 14వ వార్డు కౌన్సిలర్ ఆది శంకరయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి కెఆర్‌పిఆర్ చారిటబుల్ ట్రస్ట్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నా కలిమిలి రాంప్రసాద్ రెడ్డిడక్కిలి, బాలాయపల్లి, వెంకటగిరి మండలాలలో అంబులెన్స్ పెట్టి అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న వ్యక్తి అని ప్రతి సంక్రాంతికి యువతకి క్రీడా స్ఫూర్తి నింపుతూ ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని నేను ఇలా మీ ముందు ఒక కౌన్సిలర్ గా మాట్లాడుతున్నాను అంటే దానికి కారణం కలిమిలి రాంప్రసాద్ రెడ్డి ఆయనకి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారుఈ కార్యక్రమంలో విశ్వదయ విశ్రాంత ప్రిన్సిపాల్ రమణ రెడ్డి వైష్ణవి డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ దశరథ రామ్ రెడ్డి మరియ యువసేన అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న లేఅవుట్లను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండవ పట్టణ పరిధిలోని జగనన్న లేఅవుట్లను మున్సిపల్ కమిషనర్ తోట సాయినాథ్ ఇంజనీరింగ్ విభాగాధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి నెలాఖరులోగా ఐదు లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాల్సి ఉందన్నారు. అందులో భాగంగానే గూడూరులోనూ త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఎప్పటికప్పుడు లబ్దిదారులకు అవగాహన కల్పిస్తూ మార్చి నెలాఖరులోగా జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ డీఈ, ఏఈ ఉన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

ఉగాది నాటికి 24 వేల ఇండ్లను సిద్ధం చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు- పేద లందరికీ ఇల్లు కార్య క్రమంలో భా గంగా ఈ ఉగాది నాటికి జిల్లా వ్యాప్తంగా 24 వేల ఇండ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ పేర్కొ న్నారు.గురువారం జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్‌తో కలిసి జిల్లాలో చిత్తూరు, కుప్పం,నగరి,పలమ నేరు, పుంగనూరు అర్బన్ ప్రాంతాలలో జరు గుతున్న గృహ నిర్మాణాల పురోగతి పై హౌసింగ్ పిడి పద్మనాభంతో కలిసి డిఈలు, మున్సిపల్ కమిషనర్లతో సమీ క్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఉగాది నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల ఇండ్ల గృహప్రవేశాలు చేసేందుకు ప్రభు త్వం నిర్ణయించిం దని,ఇందులో భాగం గా మన జిల్లాలో 24వేల గృహ ప్రవే శాలు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించగా ఈ లక్ష సాధనకు గృహ నిర్మాణ శాఖ కు చెందిన ఇంజనీర్ల తో పాటు మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలో గల లేఔట్ లో నిర్మిస్తున్న గృహా ల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.. ప్రధానంగా అర్బన్ లేఔట్ లో ఇంటి నిర్మాణానికి అవస రమైనఇసుక,సిమెంటు, కమ్మి లను సంబంధిత లేఔట్‌లో ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్న వారం దరూ కలిసి తీసు కోవడం ద్వారా ఆర్థిక భారం తగ్గుతుంద న్నారు.మెపా ద్వారా ఋణ సదుపాయా న్ని లబ్ధిదారులకు అందించా లన్నారు. గృహ నిర్మాణ పను లు వేగవంతం చేసేం దుకు మేస్త్రీలు కూలీల కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఇంటి నిర్మాణంలో పురోగతి ఉం డాలని, బిబిఎల్ నుండి బిఎల్ కు, బి ఎల్ నుండి ఆర్ ఎల్ కు, ఆర్ ఎల్ నుండి ఆర్ సి కి, ఆర్ సి నుండి ఇల్లు పూర్తి అయ్యే స్థాయి కి వచ్చేలా మరియు ఇంకనూ గృహ నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారు లకు అవగాహన ను కల్పించాలని తెలి పారు. ఒక నిర్దిష్ట ప్రణాళికతో ముం దుకు వెళ్లాలని తద్వారా లక్ష్యాలను పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుం దన్నారు.. మున్సిప ల్ కమిషనర్లు,డిఈ లు సమన్వ యంతో పనిచేసి లేఅవుట్ల వారీ గా ఇండ్ల పురోగతికి కృషి చేయాలన్నారు.ఈ సమీక్షలో భాగం గా ప్రతి మున్సిపాలి టీ వారీగా వారికి కేటాయించిన లక్ష్యం ఇప్పటి వరకు సాధించిన ప్రగతి ఉగాది నాటికి ఇండ్ల పూర్తికి సంబంధించి భవిష్యత్తు ప్రణా ళికను దాని అమలు ను చర్చించారు.

భూ సమస్యల పరిష్కారానికే రీ సర్వే

విశాలాంధ్ర- గంగాధర నెల్లూరు : భూ సమస్యల పరిష్కారానికే రీ సర్వే అని రీ సర్వే డిటి చంద్ర అన్నారు మీ సర్వేలో భాగంగా గురువారం నాడు ముక్కల్తూరులో భూముల రీ సర్వే చేశారు ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ ఏదైనా భూ సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని అదేవిధంగా ఎన్నో సంవత్సరాల తరువాత జరుగుతున్న సర్వే కాబట్టి భూమికి సంబంధించి ఎవరైనా మరణించి ఉంటే వారి వారసులు తగిన ఆధారాలు చూపి భూమిని వారిపైకి మార్పు చేసుకోవాలన్నారు తరువాత రెవెన్యూ సిబ్బందికి రీసర్వేపై దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో సర్వేర్లు శ్రీకాంత్ రమణ నవీన్ వీఆర్వోలు జయరాజ్ రవి పాల్గొన్నారు.

సాంప్రదాయబద్ధంగా దేవరెద్దుకు పూజలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచర్ల మండలం కమ్మపల్లి పంచాయతీ గంటా వారి పల్లెలో సంప్రదాయబద్ధంగా దేవరెద్దుకు పూజలు చేశారు. ప్రతి ఏటా గ్రామస్తులు దేవరెద్దును ఎంపిక చేస్తారు. తొలుత దేవరెద్దు ఎంపిక కోసం గ్రామంలో ఒక ప్రదేశంలో పండ్లు తీపి పదార్థాలు ఉంచుతారు. గ్రామంలోని ఎద్దులను వద లగా వాటిలో ముందుగా పండ్లు తింటే దానిని దేవ రేద్దుగా పరిగణిస్తారు. గ్రామంలో అనంతరం గ్రామస్తులు ఉత్సవం నిర్వహించి వెంకటేశ్వర స్వామికి పూజలు చేస్తారు. దేవ రేద్దు ఉత్సవంలో విశేష జనవాహిని పాల్గొని సంబరాలు జరిపారు.

ఘనంగా యోగి వేమారెడ్డి విగ్రహానికి పూలమాలలు

విశాలాంధ్ర - పలమనేరు : పట్టణంలోని పెట్రోల్ బంకు వద్ద నూతనంగా నిర్మించిన యోగి వేమారెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి స్థానిక బలిజ అభ్యుదయ సేవా సంఘం సభ్యులైన సుబ్బ నాగయ్య, దైవప్రసాద్, రవి, కోటి, నరేష్, శ్యామ్, హరీష్,సతీష్,రాజేష్,గణేష్ ఘనంగా పూలమాలలు వేశారు. ఈ సందర్భ ంగా ఆయన ఉద్దేశించి దైవప్రసాద్ మాట్లాడుతూ... నేటి యువతరం యోగి వేమారెడ్డినీ ఆదర్శంగా తీసుకో వాలని తెలిపారు. అనంతరం రెడ్డి సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఉచిత అన్నదానం



విశాలాంధ్ర - పలమనేరు : బస్టాండ్ వద్ద గురువారం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఆధ్వ ర్యం లో పేద ప్రజల కోసం ఉచిత భోజనని ఏర్పాటు చేశారు. ఇందులో భాగం గా పేద ప్రజలు కోసం నిరంతరం తపిస్తున్న ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న పేద ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపడతారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ బి సి కుట్టి, గిరి, సుబ్ర హ్మణ్యం గౌడు, సుబ్బ నాగయ్య, ఖా జా,చాంద్ బాషా,శ్రీధర్, జగదీష్ నాయుడు, మదన్ ,శ్రీనివా సులు,సుధాకర్,మురళి, నాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

యోగి వేమారెడ్డి విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక పట్టణంలోనే పెట్రోల్ బంకు వద్ద గురువారం యోగి వేమా రెడ్డి జయంతి సంద ర్భంగా పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ జడ్పీ చైర్మన్ వాసు మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,చెంగారెడ్డి తో కలసి అంగరంగ వైభవంగా పూలమాలలు వేసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మార్కెట్ ఆవరణంలో సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటే గౌడ మాట్లాడుతూ.. వేమన రాసిన నీతి పద్యాలు రచనలు నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - తిరుపతి: చెన్నైబ్లిట్జ్ ఆధ్వర్యంలో బంగారుపాళ్యం పట్ట ణంలో నాటినుండి మూడు రోజు లు పాటు నిర్వహించనున్న వాలీ బాల్ పోటీలను విజయ వంతం చేద్దామని జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని వాలీబాల్ కోర్టు వద్ద విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో క్రీడలను ప్రోత్సహిం చాలన్న ఉద్దేశంతో చెన్నై బ్లిట్జ్ నేతృత్వంలో ఈ వాలీబాల్ పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో నాలుగు పురుషుల జట్లు నాలుగు మహిళల జట్లు పాల్గొననున్నట్లు తెలిపారు. పురుషుల జట్లు ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ, కర్ణాటక, తమిళనాడు పోలీస్, మెద్రాస్ యూనివర్సిటీ ఇలా నుండి వస్తుండగా మహిళల జట్లు కేరళ పోలీస్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, పి కే ఆర్ ఈరోడ్, భారతీయ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలల నుండి రాబోతున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలను నిర్వహించబోతున్నట్లు మాజీ క్రీడా కారులు తులసి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాలీబాల్ మాజీ కోచ్ సుదర్శన్ నాయు డు,మాజీ క్రీడాకా రులుమురారి, ఎంబికృష్ణమూర్తి, ఉపసర్పంచ్ కామరాజు తదితరులు పాల్గొన్నారు.

జనసైనికుల పట్ల పోలీసుల తీరు ఆక్షేపనీయం

విశాలాంధ్ర - తిరుపతి: జనసైనికుల పట్ల బంగారుపాళ్యం పోలీసులు ప్రవర్తించిన తీరు ఆక్షేపనీయమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని టేకుమంద గ్రామంలో పర్యటించి కేసులను ఎదుర్కొంటున్న యువతను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పర్వదినాలలో భాగంగా కనుమను నిర్వహించడం ఆనవాయితీ గా వస్తుందేనన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో పోలీసులు కలుగజేసుకొని ఉద్రిక్త వాతావరణం ఏర్పడేందుకు కారణమయ్యారన్నారు. జనసేన టీ షర్టు వేసుకున్నందుకు దానిని తొలగించే వరకు తమ కార్యకర్తలను స్థానిక వైసిపి నేతల ప్రోద్బలంతో కొట్టించడం ఎంతవరకు సబబు అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యమే లేదన్నారు జనసేన పార్టీ నుండి తమ వద్ద అన్ని రకములైన ఆధారాలున్నాయని పార్టీలో చర్చించి దాడికిపాల్పడిన వారిపై న్యాయపరమైన చర్యలను తీసుకునే అంశం పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు కోడి చంద్రయ్య, నాయకులు ఆవుల శాంతమూర్తి, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా అమ్ముతున్న వ్యక్తికి రిమాండ్

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం మొరంపల్లి పంచాయతీ కోమటి గురవయ్య గారి పల్లెలో నివసిస్తున్న బి .హేమచంద్రబాబు నాటు సారాయి తయారుచేసి అధిక ధరలకు అమ్ముతూ ఉండగా ఎస్ఐ వెంకటేశ్వర్లు తనకు వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందితో అతని పట్టుకొని ఐదు లీటర్లు నాటు సారాను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ తరలించారు.

2023లో మొదటి మ్యారేజ్ సర్టిఫికెట్ పంపిణీ

విశాలాంధ్ర - చౌడేపల్లి : పుంగనూరు నియోజకవర్గంలో సంబంధిత మండలాలకు వివాహం చేసుకున్నవారు 60 రోజులు లోపల అయితే స్థానిక సచివాలయాల్లోని మ్యారేజ్ సర్టిఫికెట్లు అందజేస్తారు లేనిప క్షంలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ పుంగనూరులో అప్లై చేసుకోవాలి చేసుకున్న వారికి ఒకటి లేదా రెండు రోజుల్లో అప్లికేషన్ పరిశీ లించి సాక్షులను సంతకాలు తీసుకొని ఇస్తున్నామని అన్నారు 2023లో చౌడేపల్లి మండలానికి సంబంధించిన దుర్గ సముద్రం గ్రామంలో జరిగిన వివాహం పాకాల బాలకృష్ణ మీనాక్షిల మ్యారేజ్ సర్టిఫికెట్ను గురువారం రిజిస్టర్ కార్యాలయంలో అందజేశారు కార్యాలయ సబ్ రిజిస్టర్ బాలాజీ మరి సిబ్బంది హరి భాస్కర్ శివ వెంకటేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులకి సర్వీసును బట్టి పదోన్నతి కల్పించాలి

- జిల్లా టిడిపి అధికార ప్రతినిధి చినబాబు

విశాలాంధ్ర -వెదురుకుప్పం: రాష్ట్రంలో సుమారు 60వేల మంది పోలీస్ సిబ్బంది ఉద్యోగుల కు చేరినప్పటి నుంచి సర్వీస్ తో నిమిత్తం లేకుండా పదోన్నతి సకాలంలో రాక కొంతమంది కానిస్టేబుల్ గానే పదవీ విరమణ అవుతున్నారని జిల్లా అధికార ప్రతినిధి చిన్నబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వెదురుకుప్పం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలీసులుగా ఉద్యోగంలో చేరినప్పటి నుంచి 20 సంవత్సరాలు పూర్తయిన పోలీసులకు హెడ్ కానిస్టేబుల్ గా, ఐదు సంవ త్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి ఏఎస్ఐ లుగా, ఏఎస్ఐలు గా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికీ ఎస్ఐ లుగా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవి దంగా ఎస్ఐ గా ఆరు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న వారికి స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు కల్పించి సర్కిల్ ఇన్స్పెక్టర్లు గా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు.వెంటనే ప్రభుత్వం హెడ్ కానిస్టేబుల్ ,ఎఎస్ఐ, ఎస్ఐ లు సీనియారిటీ లిస్ట్ తయారు చేసి క్రింద స్థాయి సిబ్బందికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .2022 సంవత్సరంలో రెండు,2023 జనవరి లో ఒకటి సరెండర్ లీవ్ సాలరీలు పెండింగ్ లో ఉన్నా యని, ఏడు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయని,ఇప్పటి వరకు ట్రావెలింగ్ అలవెన్సులు సుమారు 8 నెలలుగా రాలేదని పోలీసు సిబ్బంది స్వంతంగా ఖర్చు పెట్టిన డబ్బులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలి పారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్భాటంగా అమలులోకి తీసుకొచ్చిన వారాంతపు సెలవులు మూడు నెలలు మాత్రమే అమలు చేసి చేతులు దులుపుకున్నారని, వెంటనే వారాంతపు సెలవులు తక్షణమే అమలు చేయాలని కోరారు.గతంలో తమిళనాడులో జయలలిత ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పోలీసులు అందరికీ సబ్ ఇన్స్పెక్టర్లు గా పదోన్నతి కల్పించడం జరిగిందని చినబాబు గుర్తు చేశారు.పదోన్నతి పై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలీసు సిబ్బందికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని చినబాబు తెలిపారు.విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రైతు నాయకులు సురేష్ బాబు, పాలడుగు మధు పాల్గొన్నారు.

దొంగ ఓట్ల సంస్కృతి వైకాపాదే

విశాలాంధ్ర - చిత్తూరు : కుప్పంలో బోగస్ ఓట్లు అధికంగా ఉన్నాయి . బోగస్ ఓట్లతోనే చంద్రబాబు యం ల్ ఎ గా గెలుస్తూ వస్తున్నారు అని రాజంపేట యంపి మిథున్ రెడ్డి ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు జిల్లా తెలుగుదేశం పార్టీ నేతలు పులివర్తి నాని ఎమ్మెల్సీ దొరబాబు సురేంద్ర కుమార్ కోదండ యాదవ్ మోహన్ రాజ్ లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.కుప్పంలో చంద్ర బాబు నాయుడు ప్రజాదరణతో నే గెలుస్తున్నారని పేర్కొన్నారు.బోగస్ ఓట్లతో గెలవాల్సిన ఖర్మ ఆయనకు లేదని,కుప్పం ప్రజల హృదయాలలో ఆయన ఉన్నారన్నారు . తమ జీవితాలలో వెలుగునింపిన దేవుడు గా వాళ్ళు భావిస్తున్నారు . కుప్పం అభివృద్ధి సారథి గా కీర్తిస్తున్నట్లు వివరించారు.జగన్ పాలనలో రాష్ట్రంలో జరిగిన తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికలు , స్థానిక సంస్థల ఎన్నికలలో వైకాపా పార్టీ బోగస్ ఓట్లు , దొంగ ఓట్లు , ఎన్నికల అక్రమాలు , దౌర్జన్యాలు , తప్పుడు సంతకాలతో నామినేషన్ల ఉపసంహరణ లాంటి వాటితో నే గెలిచింది అనే నగ్న సత్యం రాష్ట్రప్రజలకు , గెలిచినవారికి ,వైకాపాపార్టీ వాళ్లకు తెలుసనికుప్పం మునిసిపాలిటీలోవైకాపా వాళ్ళు ఎన్ని అక్రమాలు చేయా లో అన్ని చేశారని, కుప్పంలో బోగస్ ఓట్లు యున్నాయి అని ప్రచారం చేసి టిడిపి ఓట్లు తొలగింప చేసే కుట్రతో నే ఈ బోగస్ ఓట్ల యున్నాయంటూ ప్రచారం మొదలుపెట్టారు . బోగస్ ఓట్ల ముసుగులో అసలు ఓట్లు గల్లంతు చేసేకుట్రకుతెరదీస్తున్నట్లువివరించారు.కుప్పంలో చంద్రబాబు నాయుడు ని ఓడించడం ఎవరితరం కాదన్నారు.

బోరును పూడ్చిన మహానుభావుడు

విశాలాంధ్ర - గంగాధర్ నెల్లూరు : మండలంలోని మహాదేవ మంగళం గ్రామంలో ఒక మహానుభావుడు ఏకంగా గ్రామానికి చెందిన త్రాగునీటి బోరును పూడ్చి వేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది గ్రామ ంలో కొన్ని సంవత్సరాల క్రితం గ్రామం త్రాగునీటి కోసం బోరు వేశారు కొన్ని రోజుల క్రితం మోటర్ రిపేర్ అవడంతో బయటికి లాగిన సమయం చూసి గ్రామంలో ఒకరు బోరును పూడ్చివేశాడు దీంతో గ్రామస్తులు మోటార్ వేయడానికి ప్రయత్నించగా బోరు చుట్టు వాహనాలు అడ్డుగా పెట్టి గొడవ చేయడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఎంపీడీవో శ్రీదేవి సమస్యపై ఆరా తీసి మోటర్ దించడానికి ప్రయత్నించగా మోటారు అందులో దిగకపోవడంతో పక్కన బోరు వేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

కోగిలేరులో భూముల పరిశీలన

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండ లంలోని కోగిలేరు గ్రామ పంచాయతీలో రెవెన్యూ అధికారులు భూముల పరిశీలన చేస్తున్నట్లు సర్పంచ్ రమేష్ బాబు తెలిపారు. గురువారం పంచాయతీ పరిధిలో మొద టిగా చీకలదిన్నేపల్లిలో ఎఫ్ పీఓఎల్ఆర్ (ఫీల్డ్ లెవెల్ ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్) కార్యక్రమంలో భాగంగా అధికారులు పర్యటించారు. రెవెన్యూ అధికారులు మొదటిగా భూ వివాదాలు, పట్టా దారు మరణించిన ఆ భూమిపై ఎవరు ఉన్నారు, ఆన్లైన్ లో నమో దు కాని భూముల వివరాలను పరిశీలిం చనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్వే నంబర్ వద్దకు అధికా రులు వచ్చినపుడు రైతులు అందుబాటులో వుండి తమ వద్ద గల పాసు పుస్తకాలు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, ఇటీవల తీసుకున్న 1 బీ ల జిరాక్స్, రెండు పాస్ ఫోటోలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ పరందామ, ఉప సర్పంచ్ ఈశ్వర్, వీఆర్వో సుధాకర్, పంచాయతీ కార్యదర్శి గణపతి, సచి వాలయంసర్వేయర్అజిత,వాలంటీర్లుపవన్,సురేంద్ర,నాయకులు సుబ్రమణ్యం, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

వైయస్సార్ భీమా నగదు మంజూరు

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండలం లోని కోగిలేరు గ్రామపంచాయతీ పరిధిలోని పొట్టగానిపల్లెలో శోభారాణి (30) మరణించగా వైయస్సార్ బీమా పథకం ద్వారా అంత్యక్రియలు గాను పదివేలు మంజూరైనట్లు సర్పంచ్ రమేష్ బాబు తెలిపారు. గ్రామానికి చెందిన సురేష్ బాబు భార్య శోభారాణి అనారోగ్య కారణంగా బుధవారం రాత్రి మృతి చెందింది. సర్పంచ్ రమేష్ బాబు చొరవతో సచివాలయ వెల్ఫేర్ అధికారితో వైయస్సార్ బీమా ప్రక్రియను మొదలుపెట్టించారు. ఆన్లైన్ ద్వారా శోభారాణి మృతి చెందినట్లు ఫిర్యాదు వెళ్లడంతో ప్రభుత్వం నుండి వైయస్సార్ బీమా పథకం ద్వారా మృతురాలి అంత్యక్రియలు గాను 10000 మంజూరు అయింది. ఈ మొత్తాన్ని మృతురాలి భర్త సురేష్ బాబు చేతికి అందజేశారు. అలాగే మిగిలిన 90000 త్వరలోనే బాధిత కుటుం బానికి అందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పరంధామ, పంచాయతీ కార్యదర్శి గణపతి, సచివాలయ వెల్ఫేర్ అధికారి నజీర్ భాష, వాలంటీర్ వినోద్ నాయకులు రెడ్డప్ప, ప్రభాకర్ పాల్గొన్నారు.

కపిలతీర్థంలో శాస్త్రోక్తంగా శ్రీ దక్షిణామూర్తిస్వామివారి హోమం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో జరుగుతున్న హోమ మహోత్స వాల్లో భాగంగా గురువారం శ్రీ దక్షిణామూర్తి స్వామివారి హోమం శాస్త్రోక్తంగా జరిగింది. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, దక్షిణామూర్తి స్వామివారి హోమం, పూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. జనవరి 20న శ్రీ దుర్గా, లక్ష్మీ, సరస్వతి హోమం, చివరిరోజైన జనవరి 21న శ్రీ రుద్ర, మహామృత్యుంజయ హోమం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో పార్థసారథి, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అందరిని మెప్పించిన మహాకవి యోగివేమన: కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు : అందర్నీ మెప్పించిన మహాకవి యోగివేమనని జిల్లా కలెక్టర్ హరి నారాయణ తెలిపారు. మహాకవి యోగి వేమన జయంతి సందర్భంగా గురు వారం జిల్లా సచివా లయంలోని గ్రీవెన్స్ హాల్ నందు వేమన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటే శ్వర్, డిఆర్ఓ ఎన్. రాజశేఖర్ తదిత రులు పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ వేమన పామరులకు కూడా అర్థమయేలా పద్యాలు చెప్పి,మె ప్పించిన కవి అని, ఆటవెలదిలో అద్భు తమైన కవిత్వం, అనంత విలువలు గల సలహాలు,సూచ నలు,తెలుగు సంగ తులు ఇమిడ్చిన మహాను భావుడు వేమన అన్నారు. వేమన పద్యాలు లోక నీతులని, సామాజిక చైతన్యం ఆ పద్యాల లక్షణ మని, సమాజంలో ఆయన సృజించని అంశం లేదని,అన్ని సమ స్యలను భిన్న కోణాల్లోంచి దర్శించి, ఆ దర్శన వైశిష్ట్యాన్ని తన పద్యాలలో ప్రదర్శించారన్నారు. ఆంగ్ల, ఐరోపా భాష లన్నింటిలోకి అన్ని ద్రావిడ భాషల్లో కి వేమన పద్యాలు అనువాదమయ్యాయని,ఐక్యరాజ్యసమితి - యునెస్కో విభాగం, ప్రపంచ భాషా కవుల్లో గొప్పవారిని ఎంపిక చేసే సందర్భంలో వేమననుఎన్నుకుని, ఆ రచనలను పలు భాషల్లోకి అనువదిం ప జేశారన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రబ్బానీ భాష, కలెక్ట రేట్ ఏఓ కులశేఖర్, కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్లసూపరిండెంట్లు సిబ్బంది,పాల్గొన్నారు. అలాగే జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి యోగి వేమన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు జడ్పీ అధికారులు పాల్గొన్నారు.

రూ. 5లక్షలు మంజూరు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

జగనన్న ఇండ్లకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసేంతవరకు పోరాటం ఆగదు

- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి జనార్ధన్

విశాలాంధ్ర - తిరుపతి : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నగరి నియోజకవర్గంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నగరి సమీపంలోని నాగరాజ కుప్పం దగ్గర ప్రభుత్వం ఇచ్చిన జగనన్న కాలనీ నీ సిపిఐ నాయకులు సందర్శించారు కాలనీలో ఇంటింటా తిరిగి లబ్ధిదారులతో మాట్లాడి వాళ్ళ కష్టాలను తెలుసుకున్నారు ప్రతి లబ్ధిదారులకి కరపత్రాలు పంచుతూ జగనన్న ప్రభు త్వం ఇస్తున్న 180 000 సాలడం లేదని వీటిపై అవగాహన కల్పించారు.నాయకులు కలిసిన మీదట జగనన్నదారులు నాయకులతో మాట్లాడుతూ ఇంటి నిర్మాణం సింపుల్ గా నిర్మించుకోవాలన్నా కూడా ఒక్కొక్కరికి ఆరు నుండి ఏడు లక్షలు ఖర్చు అవుతున్నదని వారు తెలిపారు నిర్మాణానికి కావలసిన సిమెంట్ మొదలుకొని ఇసుక ,కడగలరాళ్లు ,కమ్ములు, కంకర రాళ్లు , ఇటుక, మేస్త్రీ లకు కూలీ రేట్లు పెరిగిందని సామాన్య నిరుపేదలు ఇల్లు కట్టుకోలే నీ పరిస్థితి లో ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వానికి నిరుపేదల పట్ల నిజమైన చిత్త శుద్ధి ఉంటే ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు మం జూరు చేసి ప్రభుత్వ చిత్త శుద్ధి నిరూపించుకోవాలన్నారు జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసేంతవరకు ప్రభుత్వం పై పోరాటం ఆగదని హెచ్చరించారు ఈ కార్యక్ర మంలోనగరి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి కోదండ య్య, పట్టణ సిపిఐ కార్యదర్శి వేలన్,బాషా విజయ కుమార్ మర్కొడ్డే యులు పాల్గొన్నారు.

సస్యరక్షణ అధిక దిగుబడులు సాధ్యం

-జిల్లా వ్యవసాయ ఉప సంచాలకులు గోపాల్

విశాలాంధ్ర - కార్వేటినగరం: పంట సాగులో రైతులు సస్య రక్షణ పాటించినట్లయితే అధిక దిగుబడులు సాధిం చవచ్చని జిల్లా వ్యవసాయ ఉప సంచాలకులు గోపాల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అన్నూరు. ఆర్కేబీపేట గ్రామాల వద్ద రైతులు సాగు చేసిన వరి వేరుశెనగ, మిరప, రాగి, చెరకు అలాగే నువ్వుల పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ ఉప సంచాలకులు మాట్లా డుతూ రైతులు వ్యవసాయ అధికారులు ఇచ్చే సూచనలు, సలహాలను పాటించిండం వల్ల పంటసాగులో మంచి దిగుబడి సాధించ డానికి అవకాశం ఉందన్నారు. మిరప పంట నాటిన ప్రతి 15 రోజులు కొకసారి వేప నూనె పిచికారి చేయడం ద్వారా మిరవ పంటకు ముడత రోగం దూరమవుతుందని, ఉధృతి ఎక్కువగా ఉంటే ఆకు పై ముడత నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.2 మిల్లీ ని ఒక్క లీటరు నీటితో కలిపి పిచికారి చేసుకోవాలని, ఆకు కింద ముడత నివారణకు టోకన్ మందు 0.5 గ్రాములు, వేప నూనె 2 మిల్లీ, ఒక లీటర్ నీటితో కలిపి పిచికారి చేసుకోవచ్చన్నారు. జింకు లోపం నివారణకు ఆఖరి దుక్కిలో ఎకరానికి 20 కిలోల జింజ్ సల్ఫేట్ ఎరువు వాడాలన్నారు. చెరకు, పంటలో ఇనుము దాతు లోపం ఉన్న ఆకులు పత్రహరితం కోల్పోయి లేత పసుపు రంగులో పాలాపోయినట్లు కనిపించినప్పుడు అన్నభేదిని 20 గ్రాములు, ఒక గ్రాము నిమ్మ ఉప్పు, ఒక లీటరు నీటి చొప్పున కలిపి పదిరోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని సూచించారు, వేరుశెనగ పంటలో ఆకు మచ్చ తెగులు నియంత్రణ కొరకు మాంకోజెబ్ 2 గ్రాములు. లేదా హైక్సాకోనజోల్ 2 మిల్లీ లీటర్ల నీటితో కలిపి పిచికారి పోవడం చనిపోయినట్లయితే. వేరుకుళ్లు లేదా కాండం కుళ్లు తెగులు నియంత్రణకు సాఫ్ పొడి 25 గ్రాములు, బావి 1 గ్రాము లీటర్ నీటితో మొక్కలు తడిచేలా పిచికారి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ నాగపద్మిని, వ్యవసాయ అధికారులు లక్ష్మీప్రసన్న, హేమలత, ఏఈవోలు గాయత్రి, హేమాద్రి, ఆర్బీకే సిబ్బంది, రైతులు పలువురు పాల్గొన్నారు.

పేదలను లక్షాధికారులను చేసిన దమ్మున్న నాయకుడు జగన్

: ఎమ్మెల్సీ భరత్

విశాలాంధ్ర - కుప్పం: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాంతిపురం మండలం 64-పెద్దూరు పంచాయతీలో సర్పంచ్ రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ కు స్వాగతం పలుకుతూ వేసిన బ్యానర్ లో "కుప్పం కి కాబోయే ఎమ్మెల్యే కె.ఆర్.జే భరత్" అన్న వాక్యాలు అందరినీ ఆకట్టుకుంది. ప్రతి గడపకు ఎమ్మెల్సీ భరత్ వెళుతూ వారి కష్ట సుఖాలను పంచుకున్నారు. ప్రజలనుండి తెలుసుకున్న కొన్ని సమస్య లను తక్ష ణమే పరిష్కరించారు. ప్రతి ఒక్కరికీ అండగా ఉండటానికే, ప్రజా సమస్యల పరిష్కారానికే సీఎం జగన్మో హన్ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడుగుజాడల్లో నేను నడుం బిగించి నడు స్తున్నానని, మీకె లాంటి సమస్య వచ్చినా నేను పరిష్కరించడానికి ముందు ఉంటానని 64 పెద్దూరు ప్రజలకు ఎమ్మెల్సీ భరత్ తెలిపారు. సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అర్హులందరికీ లబ్ధి చేకూర్చి పేదలను సైతం లక్షాధికా రులను చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ది అని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో హేమమాలిని, ఎమ్మార్వో లోకేశ్వరరావు, జడ్పిటిసి శ్రీనివాసులు, ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి, వైయస్సార్సీపీ నేతలు దండపాని, నారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకం హుండీ ద్వారా 1,05,91,508 రూపాయలు ఆదాయం

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు హుండీ లెక్కింపు ద్వారా 1,05,91,508 రూపాయలు అలాగే బంగారం 25 గ్రాములు, వెండి 400 గ్రాములు, యూఎస్ఏ డాలర్స్ 2249, యూఏఈ డాలర్స్ 110, ఆస్ట్రేలియా డాలర్స్ 150, కెనడా డాలర్స్ 70, యూరో 10 ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, కార్య నిర్వహణ అధికారి వెంకటేశు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు రవీంద్రబాబు, ఎస్వీ కృష్ణారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి హరి మాధవరెడ్డి, హేమమాలిని,పర్యవేక్షకులు కోదండ పాణి, శ్రీధర్ బాబు, ఉమేష్, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బావిలో వ్యక్తి అనుమానస్పద మృతి

విశాలాంధ్ర - పాలసముద్రం : మండలంలో గురువారం నాడు వ్యవసాయ బావిలో అనుమానస్పదంలో వ్యక్తి మృతదేహం ఉండిన సంఘటన చోటుచేసుకుంది వివరాల్లోకెళితే ఎస్ ఆర్ ఆర్ కండిగ పంచాయితీ సాయి నగర్ కు చెందిన పెద్దబ్బ కుమారుడు ఎం ఉమాపతి(35) భోగి పండుగ రోజు అధిక మొత్తంలో మద్యం సేవించి రోడ్డుపై పడి ఉండడంతో కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకురాగా మళ్లీ మద్యం కోసం ఎవరు చూడని సమయంలో వెళ్లి వరి చేనుల మధ్యలో ఉన్న బావిలో పడిపోవడంతో పైకి రాలేక ప్రాణాలు కోల్పోయాడు భూమికి సంబంధించిన వ్యక్తి నీరు పెట్టడానికి బావి వైపుకు వెళ్ళగా బావిలో ఉన్న మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేశారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

యోగివేమన కవితలు భావితరానికి స్ఫూర్తిదాయకం: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : యోగి వేమన జయంతి పురస్కరించుకొని నేడు యోగివేమన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి పుష్పాంజలి ఘటించారు.గురువారం స్థానిక కలెక్టరేట్ సమావేశం మందిరంలో యోగివేమన జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించి ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో యోగివేమన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విశ్వదాభిరామ వినురవేమ అనే మాట వినని తెలుగు వారు ఉండరని యోగివేమన మహాకవి అని పామరులకు కూడా అర్థమయ్యేలా పద్యాలు ఆశువుగా చెప్పిన కవి వేమన అని గుర్తు చేశారు. సమాజ రుగ్మతలను రూపు మాపే చైతన్య పరిచే వేలాది పద్యాలు మనకి అందించారు అని తెలిపారు. వేమనకు లభించిన గౌరవం ఐక్యరాజ్యసమితి యునెస్కో విభాగం ప్రపంచ భాష కవుల్లో గొప్పవారిని ఎంపిక చేసే సందర్భంలో వేమనను ఎన్నుకుని ఆ రచనలు పలు భాషల్లోకి అనువదింపజేశారని వేమన పద్యాలు లోకనీతులు, సామాజిక చైతన్యం కలిగించేవిగా కుల వ్యవస్థ, మతం తదితర సామాజిక అంశాలపై సరళ భాషలో హృదయానికి అందుకునేలా హత్తుకునేలా తన పద్యాలతో చైతన్యం కలిగించారు అని గుర్తు చేశారు. ఆయన జీవితాన్ని మరియు కవితల్ని స్ఫూర్తిగా తీసుకొని యువత ప్రజలు అందరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి చెన్నయ్య జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, విద్యాశాఖ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ ఒట్టి బూటకం

ట్రూ ఆఫ్ చార్జీల విధానాన్ని రద్దు చేయాలి : సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో నేడు నిర్వహిస్తున్న ఆన్లైన్ ప్రజాభిప్రాయ సేకరణ ఒట్టి బూటకమని ఇది కార్పొరేట్లకు అనుకూలంగానూ కష్టజీవులకు భారంగాను ఉంటున్నది, కనుక ట్రూ ఆఫ్ చార్జీల విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . గురువారం ఎస్ పీడిసిఎల్ కార్యాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆన్లైన్ కార్యక్రమం ఒట్టి బూటక మని రద్దు చేయాలని కోరుతూ ఎస్ పీడిసిఎల్ కార్యాలయం ఎదుట సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వ హించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఎస్ ఈ గారికి ప్రజా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సంద ర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ విశాఖలో కూర్చొని ఆన్లైన్లో విద్యుత్ నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడానికి ఇది ప్రజల కోసం కాదని కార్పొరేట్లకు అనుకూలంగా ఉండే పద్ధతులలో జరుగుతున్న సమావేశంగా పేర్కొంటూ ఆయన తీవ్రంగా తప్పుపట్టారు . రైతులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనే విధంగా ఆడిటోరియంలో పబ్లిక్ ప్రదేశాలలో కాకుండా దొంగ చాటుగా ఏసి రూముల్లో ప్రజాభిప్రాయకరణ చేయడం దారుణం అన్నారు . గ్రామీణ ప్రాంతాల్లో అనేక సంవత్సరాలుగా రైతులు ట్రాన్స్ఫార్మర్ల కొరకు వేలాది రూపాయల డబ్బులు కట్టి ఎదురుచూస్తున్నారు తప్ప కనీసం ట్రాన్స్ఫార్మర్లు కూడా ఏర్పాటు చేయలేని దయనీయ స్థితిలో విద్యుత్ సంస్థ ఉండడం అత్యంత బాధాకరం అన్నారు . చిన్న సన్నకారు రైతులకు నష్టదాయకంగా ఉండే విధంగా వ్యవసాయ మోటార్లకు విద్యుత్తు మీటర్ల బిగించ దాన్ని తక్షణమే రద్దు చేసుకోకపోతే రైతాంగం పెద్ద సంఖ్యలో ప్రజా ఆందోళనకు పూనుకుంటారని హెచ్చరించారు . ట్రూ ఆఫ్ చార్జీల వల్ల పేద మధ్యతరగతి సామాన్య ప్రజలకు తీరని నష్టంతో పాటు మోయలేని భారాలు అధికమవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల్ని ప్రభుత్వ పథకాలకు దూరం చేస్తున్న ట్రూ ఆఫ్ చార్జీలను తక్షణమే రద్దు చేయాలని లేకుంటే 2000 సంవత్సరం గత ప్రభుత్వం పై చేసిన విద్యుత్ పోరాటాన్ని కొనసాగించి చంద్రబాబును దింపినట్టు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూడా దింపుతామని హెచ్చరించారు. తిరుపతి నగరంలో ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న ఎస్సీ ,ఎస్టీలకు తక్షణమే మీటర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సింహం పెంచలయ్య ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ , సిపిఐ నగర్ కార్యదర్శి జల్లా విశ్వనాథ్ , నాయుకులు కే వై రాజా, ఎం శివ ,కే పద్మనాభ రెడ్డి, డి రామచంద్రయ్య, జె నాగరాజు ఎంఆర్ బాబు, ఎన్ మంజుల,ఎ పి బాల, ప్రమీల, విజయ, మునీశ్వర్ , పూర్ణ, నాగరాజు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హెూదా సమర యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక తిరుపతి, బైరాగిపట్టెడలోని జీయఎస్కె భవన్ లో విద్యార్థి, యువజన ప్రజా సంఘాల అధ్వర్యంలో ప్రత్యేక హెూదా సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బండి చలపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాధవ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, పీడీఎస్యూ జాకీర్, ఆమ్ఆద్మి నగేష్, బీసి విద్యార్థి నాయకులు విజయ్, పీడీఎస్యూ ఆది శేషు మాట్లాడు తూ రాష్ట్రానికి హెూదా ఇవ్వకుండా కేంద్రం లో మోడీ మోసం చేస్తుంటే,రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం తనకు అధికారం వస్తానే కేంద్రం లో ఎవరు వున్నా మెడలు వంచి హెూదా తెస్తానని చెప్పి ఇపుడు మోడీకి సలామ్ కొట్టడం సిగ్గు చేటు అని అన్నారు.అదేవిధంగా బస్సు యాత్ర ముఖ్య ఉద్దేశం ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇవ్వాలి అదే విధంగా విశాఖ ఉక్కు ప్రవేటికర నను ఆపాలి, విశాఖను రైల్వే జోన్గా ప్రకటించాలని అనంతపురంలో ఉన్నటువంటి సెంట్రల్ యూనివర్సిటీకి నిధులు కేటాయించి,వైద్య విద్య సంస్థలు ఏర్పాటు చేయాలి రాజధాని నిర్మాణానికి నిధులు విడుదల చేయాలి నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, రాష్ట్రంలో ఉన్నటువంటి ఎంపీలు పార్లమెంట్లో వెళ్లి మోడీతో భజనలు చేయకోకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం పార్లమెంట్లో చర్చించి ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి విద్యార్థి నిరుద్యోగులకి ఉపాధి హామీకల్పించలన్నారు.. హెూదా సాధన కోసం ఈ నెల 20 న హిందూపురంలో ప్రారంభం అయ్యి 23న మధ్యాహ్నం 3 గంటలకి చేరుకోగా భారీ ఎత్తున విద్యార్థి, యువజన సంఘాల అద్వర్యం లో భాహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని తెలియ చేసారు, అనంతరం 23సాయంత్రం శ్రీకాళహస్తి కి యాత్ర చేరుకొని రాత్రి అక్కడే బస చేసి 24న ఉదయం 10 గంటలకి అంబేద్కర్ సర్కిల్ వద్ద సభ ఏర్పాటు చేస్తాం అన్నారు..ఈ సమావేశం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్, సురేష్, చిన్న, బాలాజీ, సురేష్,ఎస్ఎఫ్ఐ నాయకులు అక్బర్, రవి, నాగరాజు, మహిళా సంఘం మంజుల, ప్రమీల, టాక్సీయూనియన్ బాల, పూర్ణ, ప్రజా నాట్యమండలి నాగరాజు,ఏఐటీయూసి రాధా కృష్ణ, రాజా, రామ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో చాగంటి ప్రవచనాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది అత్యంత వైబోపేతంగా ఆధ్యాత్మిక చింతన వెల్లి విరిసే విధంగా శ్రీకాళహస్తీశ్వర పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీని వాసులు కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సహకారంతో బ్రహ్మోత్సవాల్లో దుర్జటి కళావేదికపై నుంచి అత్యధికంగా ఆధ్యాత్మిక ప్రవచనాలు ఉండేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్తలు చాగంటి కోటేశ్వరరావు, ప్రముఖులను బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రవచనం చేసే విధంగా వారితో సంప్రదింపులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చాగంటి కోటేశ్వరరావుని దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు కలిసి బ్రహ్మోత్సవాల్లో ఒకరోజు సమయం కేటాయించి ప్రవచనం చేయాలని కోరారు. ఫిబ్రవరి 21వ తేదీన సభాపతి కళ్యాణం రోజున చాగంటి ప్రవచనం చేసేందుకు అంగీకారం తెలిపారు. ఈ మేరకు దేవస్థానం చైర్మన్ కు సమయాన్ని ఖరారు చేస్తూ సమాచారం అందించారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రవచనం చేసేందుకు అంగీకారం తెలిపిన చాగంటి కోటేశ్వరావు కు దేవస్థానం చైర్మన్ అంజూరు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చాగంటి కోటేశ్వరావుని శ్రీకాళహస్తీశ్వర పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు శేషవస్త్రంతో సత్కరించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని , తీర్థప్రసాదాలను అందచేశారు.

రీసెర్చ్ అసిస్టెంట్ కొరకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర -తిరుపతి ఎస్వీయూ: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఉమెన్ బయోటెక్ ఇంక్యుబేషన్ ఫెసిలిటీ నందు తాత్కాలిక ప్రాతి పదికన పని చేయుటకు రీసెర్చ్ అసిస్టెంట్ పోస్ట్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిఈఓ ఆచార్య కళారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 28వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు. వివరాల కోసం యూనివర్సిటీ వెబ్సైట్ ను సంప్రదించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ హమాలీ, ముఠా, జట్టు, కళాసీ వర్కర్స్ యూనియన్ 3వ రాష్ట్ర మహాసభలుజయప్రదం చేయండి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే రవాణా వ్యవస్థకు మోతబరువు అనేది చాలా ముఖ్యమైన అంశమని వీరు తరతరాలుగా ఒకేపని చేస్తున్నా వీరికి ఏలాంటి చట్టాలు,హక్కులు లేవని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సుధాకర్ రెడ్డి అన్నారు. అంగళ్ళ యాజమాన్యాలతో రెండేళ్ళకో మూడేళ్ళకో కూలీ రేట్లు పెంపు అగ్రిమెంట్ చేసుకోవడం యాజమాన్యాల దయతో బ్రతకడమే వీరికి వున్న సాంప్రదాయ హక్కు, వీరికిప్రభుత్వాలు ఎలాంటి హక్కులు కల్పించపోవడం చాలా విచారకరమని అన్నారు. దేశంలో వ్యవసాయ రంగం, నిర్మాణ రంగం తరువాత అతిపెద్ద రంగం హమాలీ రంగమని ఇలాంటి వ్యవస్థ కలిగినరంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించకపోవడం దురుదృష్టకరమన్నారు. ఎఐటియుసి కార్యదర్శి నాగేంద్ర మాట్లాడుతూ హమాలీలు ఒళ్ళువంచి పనిచేయకపోతే ప్రజలకునిత్యావసర సరుకులు అందవు. సిమెంట్, కమ్మీ, పెయింట్, ఇటుక, ఇసుక, కలప, కరెంట్ సామాన్లు తదితర వస్తుసామాగ్రిమోయకపోతే అందమైన భవనాలు తయారుకావు, పైగా లక్షల సంఖ్యలో వున్నా భవననిర్మాణ కార్మికులకు పనులు దొరకవు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, ఎత్తడం, దించడం చేయకపోతే వ్యవసాయం ముందుకు సాగదు. హమాలీ వ్యవస్థలేకపోతే ప్రజా రవాణా చాలా కష్టతరం అవుతుంది. హమాలీ తన బ్రతుకునంతా బజారుకు దారపోసి చీకటిలోబ్రతుకు నీడ్చుతు న్నాడని, నిరంతరం ఇలా లోడింగ్ అన్లోడింగ్ పనులు చేసి అనారోగ్యాలకు బలౌతున్నా పాలకులకు చలనం లేదన్నారు. ధరలకు అనుగుణంగా కూలీరేట్లు పెరగాలని,ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ప్రమాధ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. ఇలాంటి వాటికోసం మనకు భవన నిర్మాణకార్మికుల తరహాలో సంక్షేమ చట్టాం కావాలని ఎ.పి. హమాలీ, ముఠా, జట్టు, కళాసీ వర్కర్స్ యూనియన్ రాష్ట్రవ్యాపితంగా పెద్ద ఎత్తున పోరాటాలు సాగించింది, భవిష్యత్లో మరెన్ని ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం వుందన్నారు.ఈ తరుణంలో భవిష్యత్ ఉద్యమ రూపకల్పనకు తిరుపతి మహానగరంలో 2023 జనవరి 29,30,31వ తేదీలలో జరిగేకళాసీరాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు బాషా,మీరాలు,ఉదయ్, వెంకటేష్, లక్ష్మీ నారాయణ,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బాలు తదితరులు పాల్గొన్నారు.

24న మహిళా వర్శిటిలో స్పాట్ అడ్మిషన్స్

విశాలాంధ్ర -తిరుపతి ఎస్వీయూ: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నందు బి.ఫార్మసీ కోర్సులో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈ నెల 24 వ తేదీన స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించనున్నట్లు ఫార్మసీ విభాగాధిపతి ఆచార్య బి. శైలజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన బైపీసి స్ట్రీం మహిళా అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతొ పాటు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని 24 వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 11 గంటల మధ్య వర్సిటీలోని ఫార్మసీ విభాగం నందు హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు వర్శిటి వెబ్సైట్ ను సందర్శించాలని సూచించారు. ఎంపిక కాబడిన విద్యార్థినులు రూ. 17,834 ఫీజు అదే రోజు చెల్లించవలసి ఉంటుందని, స్పాట్ అడ్మిషన్స్ ద్వారా చేరిన విద్యార్థినులకు ఫీజు రేయింబర్సుమెంట్ వర్తించదని పేర్కొన్నారు.

డాక్టర్ ఎంఎల్పీ రెడ్డికి అంతర్జాతీయ గుర్తింపు

విశాలాంధ్ర -తిరుపతి ఎస్వీయూ: తిరుపతికి చెందిన డాక్టర్ ఎంఎల్ పీ రెడ్డికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. అంతర్జాతీయ అడ్వాన్స్ మెటీరియల్ అసోసియేషన్ డాక్టర్ ఎంఎల్ పీ రెడ్డిని ఫెలోగా ప్రకటించి గౌరవించింది. డాక్టర్ ఎంఎల్ పీ రెడ్డి పరిశోధనా కృషికి ఈ గుర్తింపు, గౌరవం లభించాయి. డాక్టర్ ఎంఎల్ పీ రెడ్డి గతంలో ఎస్వీ యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో పీజీ, పిహెచ్.డీ పూర్తి చేశారు. వివిధ జాతీయ, అంతర్జాతీయ సద స్సుల్లో పాల్గొన్నారు. వీరు రూపొందించిన 250 పరిశోధనా పత్రాలు ప్రముఖ జర్నల్స్ లో ప్రచురితమ య్యాయి. పలు పుస్తకాలు కూడా రాశారు. ప్రస్తుతం తిరుపతి రూరల్ తుమ్మలగుంటలో నివాసం ఉంటున్నా రు. రేర్ ఎర్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నారు. డాక్టర్ ఎంఎల్ పీ రెడ్డిని అంతర్జాతీయ అడ్వాన్స్ మెటీరియల్ అసోసియేషన్ ఫెలోగా గౌరవించిన సందర్భంగా ఎస్వీయూ ఫిజిక్స్ విభాగం అధ్యాపకులు ఆచార్య బి. దేవప్రసాదరాజు అభినందించారు. మన ప్రాంతానికి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎల్ పీ రెడ్డి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు, గౌరవం పొందడం గర్వకారణమని పేర్కొన్నారు.

వేమన నీతిని ప్రతి ఒక్కరూ అనుసరించాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రతి ఒక్కరూ వేమన పద్యాలు నేర్చుకొని వాటి లోని నీతిని అనుసరించాలని వక్తలు తెలిపారు. యోగి వేమన జయంతి ఉత్సవాలలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచగున్నేరి గ్రామంలో యోగి వేమన జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శతక పద్య పోటీలు నిర్వహించి, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. అలాగే విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వేమన పద్యాలునేర్చుకొనివాటిలోని నీతిని అనుసరించాలని విద్యార్థు లకు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణన్, ఉపాధ్యాయులు లింకన్, సుజాత, రాజశేఖర్, రామమూర్తి, హేమలత, సుకాంత్, ప్రభాకర్, ప్రజాప్రగతి ట్రస్ట్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మన్నారు పోలూరులో గడపగడపకి మన ప్రభుత్వం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : మన్నారు పోలూరు లో చిన్న గిరిజన పాల్యం, పెద్దగిరిన పాల్యం ,ఎన్టీఆర్ నగర్, బ్రాహ్మణ వీధి, అల్లూరు సీతారామరాజు వీధి, శ్రీకాళహస్తి రోడ్డు లలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మన్నార్పొలుడులోని ప్రతి గడపగడపకు వెళ్లి వారికి నవరత్నాలలో పథకాలు అందుతున్నాయా లేవా అనే విషయం మీద చర్చించారు జగనన్న ప్రభుత్వం పేదల ప్రభుత్వమని బడుగు బలహీన వర్గాల కొండంత అండగా ఉండే ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు, ఈ కార్యక్రమంలో నియోజవర్గ సమన్వయకర్త సుధీర్ రెడ్డి, సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంఘం కృష్ణ, పూసల బలిజ డైరెక్టర్ తుపాకుల ప్రసాద్, వైసిపి సీనియర్ నాయకులు గోగుల తిరుపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు తుపాకుల సుశీల గుణపాటి మునుస్వామి బదిలీ మహేష్ పముజల విజయలక్ష్మి ముని ప్రసాద్ కో ఆప్షన్ సభ్యులు కాలాస్ బాబురావు కళ్ళత్తూరు సునీల్ రెడ్డి, అధికారులు మున్సిపల్కమిషనర్ నాగిశెట్టి నరేంద్ర కుమార్, అధ్యక్షురాలు స్వప్న గ్రామ సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

వైన్ షాప్ ఆవరణంలో నిత్యం మందుబాబుల గొడవలు

- చూచి చూడనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికార యంత్రాంగం

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని తాల్వాయిపాడు గ్రామము వద్ద ఎన్ హెచ్ 71 జాతీయ రహదారికి కూసంత దూరంలో ఉన్న వైన్ షాప్ పక్కనే ఓ కూల్ డ్రింక్ షాప్, పెళ్లకూరు మండలంలో, ఇతర మండలాల్లో వైన్ షాప్ పక్కన కూల్ డ్రింక్ షాప్ నిర్వహణ చట్ట విరుద్ధమని అలా పెట్టిన వారిపై చర్యలు తీసుకొని తొలగించిన సందర్భాలు కోకొల్లలు, మండలంలో పెళ్లకూరు, చెంబెడు, తాల్వాయిపాడు మూడు చోట్ల వైన్ షాపులు ఉన్నప్పటికీ తాల్వాయిపాడు షాప్ కే ఈ వసతి కల్పించడం ఉన్నవాడికొక న్యాయం లేని వాడికి ఒక న్యాయం అంటూ సంబంధిత అధికారుల వ్యవహారం, వైన్ షాప్ పక్కనే ఈ షాప్ ఉన్నందున 24 గంటలు మందు అందుబాటులో ఉండటం వలన అనేక కుటుంబాలు నాశనం అయిపోతున్నాయి అంటూ పలువురు స్థానికులు వా పోతున్నారు. ఈ షాపు వైన్ షాప్ కన్నా ముందు తెరవబడి,షాప్ క్లోజింగ్ తర్వాత క్లోజ్ అవుతుంది. ఇచ్చట మందుబాబులకు కావలసిన శీతల పానీయాలు, వాటర్ ప్యాకెట్స్, వాటర్ బాటిల్స్ ,పాన్ మసాలా, గుట్కా, హాన్స్ అన్ని అందుబాటులో ఉండడం వల్ల మం దు తీసుకున్న ప్రతి ఒక్కరూ షాపుకు వీరువైపులా, షాపు ప్రక్కన, రహదారులకు విరువైపుల కూర్చుని అక్కడ మద్యం సేవించి పలు గొడవలకు ,అనైతిక కార్యక్రమాలకు దారితీస్తుంది. ఇది ఇలానే కొనసాగితే గ్రామములో ఎన్నో కుటుంబాలువి నాశనానికి దారితీస్తుంది. గతంలో తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వైన్ షాప్ పక్కన ఉన్న కూల్ డ్రింక్ షాపులను, మద్యం సేవించడానికి, నిషేధిస్తూ నాలుగు రోజులపాటు నిబంధనలు పాటించి మరల కొనసాగింపు,ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాలి.

ప్రజానాట్యమండలి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం అం టూ కళా సాంస్కృతిక విధానాన్ని తీసుకు రావడానికి ప్రజా నాట్యమండలి పోరా టాలు నిర్వహిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి రాష్ట్ర నాయకత్వం నూతన సంవత్సర క్యాలెండర్ను తీసుకు రావడం అభినందనీయమని సిపిఐ సీనియర్ నాయకులు , రచయిత ఏం పార్థసారథి తెలిపారు.గ్రామీణ కళలు బతికించుకోవాల్సిన అవసరం ఈ సమాజానికి ఉందని ఆ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి భవిష్యత్తుతో కార్యక్ర మాల్లో భాగంగా కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చింతా రవి స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ప్రజా కళాకారులు పాల్గొన్నారు.

వైసిపి నాయకత్వానికి తగిన గుణపాఠం చెబుదాం

-బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఉమేష్ రావు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక చర్యలను ఎక్కడికక్కడ అడ్డుకుంటూ, రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో గల ఆయా శాసనసభ్యుల అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న బిసి నాయకత్వాల అణచివేత ధోరణిని మానుకోకపోతే బిసి లందరూ సంఘటితమై వైసిపి నాయకత్వా లకు తగిన గుణ పాఠం చెబుతామని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'అందితే జుత్తు లేకపోతే కాళ్ళు' అన్న చందాన వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఎలాగైనా అధికారంలోకి రావడానికి యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీ వర్గాల కాళ్ళూ గడ్డాలు పట్టుకొని ఓట్లు దండుకొని, ముఖ్య మంత్రి పీఠం ఎక్కగానే బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని రాజకీ యంగా, ఆర్థికంగా, సామాజికంగా అత్యంత కిరాతకంగా అణచివేతకు గురి చేస్తున్నాడని ఆరోపిం చారు. ఇటీవల పుంగనూరు నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యుడు, మంత్రి అయిన పెద్దిరెడ్డికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడుతున్న బిసి వర్గానికి చెందిన రామచంద్ర యాదవ్ అనే ఒక నాయకుడి ఎదుగుదలను చూసి ఓర్చుకోలేక పెద్దిరెడ్డి అనుచరులు యాదవ్ కు చెందిన స్థిర, చర ఆస్తులను ధ్వంసం చేయడమే కాక, అతని పైనే తిరిగి పోలీసు కేసులు బనాయించి వేధించడం 'బిసి ల అణచివేత' కాదా అని ప్రశ్నించారు. కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి బలమైన మద్దతుదారులుగా ఉన్న బిసి నాయకత్వాలను అణచివేయడానికి జగన్మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి లు కలిసి తెలుగుదేశం పార్టీకి చెందిన బిసి నాయకత్వాలపై తీవ్రమైన అభియోగాలు మోపి జైళ్ళకు పంపడాన్ని ఉపేక్షించేది లేదని, జగన్, వారి వైసిపి నాయకులకు సరైన సమయంలో తగిన రీతిలో సమాధానం చెప్పడానికి బిసిలు ఎదురు చూస్తున్నారని ఉమేష్ హెచ్చరించారు.

పనులుపై దృష్టి పెట్టకపోతే ఇంటికి పోవాల్సిందే

- డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్ ఆగ్రహం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేసే పనులు గుర్తించి కూలీల సంఖ్య పెంచకపోతే మీ ఉద్యోగాలకు రాజీనామా పెట్టి ఇంటికి పోవా ల్సిందే డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ గ్రహం చెందారు. మండలంలోని పార్లపల్లి పంచా యతీ పరిధిలో గురువారం ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ వంద రోజుల పని తీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ సిబ్బందితో ఆయన మాట్లాడు తూ అనుకున్న స్థాయిలో కూలీలకు పని కల్పించడంలో ఉపాధి హామీ మండల స్థాయి అధికారి సిబ్బంది చొరవ చూపకపోవడంతో కూలి పనులు సక్రమంగా జరగటం లేదని ఆయన వారితో వాపోయారు, మొట్టమొదటగా ప్రకారం ఎలాంటి పనులు చేయాలన్నది దించి ఇప్పించడమే ప్రభుత్వ ధ్యేయం, పనులు గుర్తించడంలో నిర్లక్ష్యం వహించకూడదన్నారు,ఇద్దరం ముగ్గురితో పనులు చేయకూడద న్నారు, అధిక సంఖ్యలో పనులు కల్పించి కూలీలకు ఉపాధి కల్పించవలసిన బాధ్యత మనదే అన్నారు, పనులు పై నిర్లక్ష్య వహిస్తే మీరు ఇంటికే పరిమితం కావలసి వస్తుందని ఆగ్రహించారు, అనంతరం పార్లపల్లి గ్రామంలో జగనన్న గృహ నిర్మాణం పనులను హౌసింగ్ పీడీ గా ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఎంపీడీవో త్రివిక్రమ్ రావు, హౌసింగ్ అధికారులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న గృహ నిర్మాణ పథకాన్ని పేద ప్రజలకు మంజూరు చేసిన గృహ నిర్మాణం వేగవంతం చేసి గృహప్రవేశాలకు అధికారులు చొరవ చూపే విధంగా గృహ నిర్మాణం పనులు వేగవంతం చేయలేదని వారి పైన ఆగ్రహించారు. గృహ లబ్ధిదారులకు అవగాహన కల్పించి గృహ నిర్మాణం పనులు వేగవంతం చేయడంలో ఎంపీడీవోలు కీలకపాత్ర వహించి గృహ ప్రవేశాలకు చొరవచూపాలన్నారు, పేదలకు సేవ చేయడమే ప్రభుత్వం మనకు ఇచ్చిన బాధ్యతగా వహించి పనులపై దృష్టి పెట్టాలని అధికారులపై విరుచుకుపడ్డారు, సం క్షేమ పథకాలు ప్రజలకు చేరి చేయలేకపోతే సచివాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఉద్యోగాలకు రాజీనామా పెట్టి వెళ్లాల్సిందే అన్నారు, ఇంజనీర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్ పనులు పై నివేదిక తయారు చేయడంలో నిర్లక్ష్యం వహించకూడదన్నారు. ఉద్యోగస్తులు అంకితభావంతో పనిచేసినప్పుడే మనపై బరువు బాధ్యతలు పెరుగుతాయి అన్నారుఈయన వెంట ఏ పి డి ప్రేమ కుమార్,ఏపీఓ భానుప్రియ, క్లస్టర్ సాంకేతిక సహాయకులు స్వామిదాస్, టెక్నికల్ అసిస్టెంట్ జిసివెంకటయ్య, మోహన్, ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

బలరామరెడ్డి సేవలు చిరస్మరణీయం : ఆచార్య కుసుమ కుమారి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అభివృద్ధికి మాజీ సిండికేట్ సభ్యులు మొక్కల బలరామరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య పి. కుసుమకుమారి కొనియాడారు. ఈ మేరకు వర్సిటీలోని ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో ఎస్వీయూ మాజీ ఉపకులపతి ఆచార్య పి. జయరామరెడ్డి నేతృత్వంలో బలరామరెడ్డి 13వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలరామరెడ్డి ధర్మనిధి ఉప న్యాసం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య కుసుమకుమారి మాట్లాడుతూ బలరామిరెడ్డి 20 సంవత్సరాల పాటు ఎస్వీయూకు ఎనలేని సేవ చేశారని తెలిపారు. స్విమ్స్ డైరెక్టర్, ఉపకులపతి డాక్టర్ బి. వెంగమ్మ మాట్లాడుతూ బలరామ రెడ్డి స్విమ్స్ కు పాలకవర్గ సభ్యులుగా పనిచేశారని, స్విమ్స్ అభివృద్ధిలో ఎంతో పాలుపంచుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా వర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున, రచయిత పెమ్మరాజు గోపాలకృష్ణ, సీనియర్ పాత్రికేయులు జి. శ్రీధర్, ఆచార్య పి. మునిరత్నం రెడ్డి, ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ పెంచల ప్రసాద్, భూమన్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి రాజీనామా దిశగా మిద్దెల హరి...?

బుజ్జగించడానికి మంత్రి పెద్దిరెడ్డి ప్రయత్నాలు - బీసీ నేత వెళితే వైసీపీకి భారీ ఎదురు దెబ్బే

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా వైసీపీ బీసీ విభాగం అధ్య క్షులు మిద్దెల హరి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీ నామా చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ నెలాఖరుకు ఆయన వైసీపీ వీడను న్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. మిద్దెల హరి రాజీనామా విష యం బయ టకు పొక్కడంతో ఆయనను బుజ్జ గించ దానికి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వయంగా రంగం లోకి దిగినట్లు తెలిసింది. ఇందులో భాగంగానే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వ యంగా బుధవారం రెండు, మూడు పర్యాయాలు మిద్దెల హరికి ఫోన్ చేశారు. అయితే ఆ సమయంలో మిద్దెల హరి ఫోన్ అందు బాటులో లేక పోవడంతో మంత్రి మరోసారి ప్రయత్నం చేద్దామని చెప్పినట్లు తెలిసింది. మిద్దెల హరి వైసీపీ వీడితే శ్రీకాళహ స్తిలో ఆ పార్టీకి చాలా పెద్ద ఎదురు దెబ్బ తగిలే ప్రమాదముంది. శ్రీకాళహస్తితో పాటు తిరు పతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో కూడా మిద్దెల హరి ప్రభావం పడనుంది. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే.... శ్రీకాళహస్తికి చెందిన మిద్దెల హరి పద్మశాలి కులానికి చెందిన వారు. ఈయ న సుమారు రెండు దశాబ్దాలుగా శ్రీకాళహస్తిలో స్కిమ్స్ విద్యా సం స్థలు నిర్వహిస్తున్నారు. ఈ విద్యా సంస్థలు ఎంతో పేరు గాం చాయి. మిద్దెల హరి నిజాయితీకి మారు పేరు. పేదలకు సాయం చేయడంలో ముందుంటారు. అందుకే ఈయనకు శ్రీకాళహస్తి ప్రాం తంలో చాలా మంచి పేరు ఉంది. ఈయన ఒకవైపు విద్యా సంస్థలు నిర్వ హిస్తూనే... మరోవైపు రాజకీయం వైపు ఆకర్షి తులయ్యారు. వైసీపీ ఆవిర్భావం నుంచి అదే పార్టీలో కొనసా గుతున్నారు. ఈయన కు బీసీల్లో మంచి పట్టు ఉండటంతో వైసీపీ అధి ష్ఠానం మిద్దెల హరిని మొదట ఉమ్మ డి చిత్తూరు జిల్లా బీసీ విభాగం అధ్య క్షులుగా నియమిం చారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ తరువాత మిద్దెల హరికి తిరుపతి జిల్లా బీసీ విభాగం అధ్యక్షులుగా నియమించారు. ప్రస్తుతం ఈయన ఈ పదవిలో కొనసా గుతున్నారు. వైసీపీనే శ్వాసగా...మిద్దెల హరి వైసీపీలో చేరినప్పటి నుంచి పార్టీనే శ్వాసగా పని చేస్తున్నారు. బియ్యపు మధుసూదనరెడ్డి 2014 ఎన్నికల్లో ఓటమి చెందిన తరువాత తన సొంత వ్యాపారాల నిమిత్తం బెంగళూరులో ఉంటూ... అపుడపుడు శ్రీకాళహస్తికి వచ్చేవారు. ఆ సమయంలో శ్రీకాళహస్తిలో వైసీపీ బాధ్య తలను మిద్దెల హరి తన భుజస్కంధాలపై వేసుకున్నారు. ఈయన 2013లో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి ఆప్కో డైరెక్టరుగా ఎన్నికయ్యారు. ఈ పదవిలో ఈయన 2018 వరకు కొనసాగారు. ఆప్కో డైరెక్టరుగా చేనేతలకు ఎన్నో సేవలు చేసి గుర్తింపు పొందారు. ఎన్నో చేనేత కుటుంబాలను ఆదుకు న్నారు. ఇక 2014లో జరిగిన పురపా లక ఎన్నికల్లో శ్రీకాళహస్తి ఛైర్మన్ పదవిని జనరల్ కు కేటా యిం చినా... వైసీపీ నుంచి ఛైర్మన్ అభ్యర్థిగా ఈయన బరిలోకి ది గారు. ఎన్నికల ఖర్చు మొత్తం ఈయనే భరించారు. ఈయన నివాసం ఉండే 6వ వార్డు ఎస్టీలకు కేటాయిం చడంతో... 4వ వార్డు నుంచి బరిలోకి దిగారు. ఆ వార్డు నుంచి 350 పై చిలుకు మెజార్టీతో గెలుపొందారు. పురపాలక కౌన్సిల్ లో మిద్దెల హరి ఫ్లోర్ లీడరుగా వ్యవహరించారు. కౌన్సిల్లో ప్రతి పక్ష నేతగా ఎంతో సమర్థవ ంతంగా వ్యవహరి ంచారు. శ్రీకాళహస్తిలో ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. కన్నలికాలువ పనులు ముం దుకు సాగా యంటే ఇందుకు ప్రధాన కారణం మిద్దెల హరి. ఈ కాలువ కోసం ఎన్నో పోరాటాలు చేశారు. ఇక పార్టీ ఏ కార్యక్రమం జరగాలన్నా ఆ బాధ్యతలను ఈయన తన భుజాలపై వేసుకు నేవారు. పార్టీ ఏ బాధ్య తలు అప్పగించినా చేసే వారు. ఇలా ఆయన పోరా టాలు... ప్రజా సేవ చేస్తూ శ్రీకాళహ స్తిలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపా దించు కున్నారు. ఇక వైఎస్ జగన్ ఓదార్పు యాత్ర సందర్భంగా 2018 జనవరి 17న ఏర్పేడు మండలం పాపా నా యుడుపేటలో జరిగిన బీసీ సదస్సు నిర్వహణ బాధ్యతలను ఈయనే చూశారు. జనసమీకరణ భాధ్యతతో పాటు... సభకు అయిన మొత్తం ఖర్చు ఈయనే భరించారు. ఆ సభకు అధ్య క్షత కూడా ఈయనే వహిం చారు. నాడు జనప్రవాహం చూసి జగన్ కూడా ఉప్పొంగి పోయారు. ఇక 2019లో జరిగిన సార్వత్రిక ఎన్ని కల్లో వైసీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదనరెడ్డి విజ యానికి ఎంతో కృషి చేశారు. 2019 ఎన్నికల తరువాత... 2019 ఎన్నికల్లో బియ్యపు మధుసూదనరెడ్డి శాసనసభ్య లుగా విజయం సాధించిన తరువాత మిద్దెల హరికి క్రమంగా ప్రాధాన్యత తగ్గిస్తూ వచ్చారు. పార్టీ కార్యక్ర మాలకు ఆహ్వానించడం మానేశారు. ఈయన ప్రత్యేకంగా కార్యక్ర మాలు నిర్వహిం చుకోవాల్సివచ్చింది.ఈ కారణంగా బియ్యపు మధు సూదనరెడ్డికి, మిద్దెల హరి మధ్య అఘాతం పెరిగింది. ఇది చాలా దూరపోయింది .దీనికితోడుపార్టీ కోసంసర్వస్వంత్యాగంచేసి...రూ.కోట్లుఖర్చుచేసిన నేతకు గుర్తింపు లేకుండా పోవడమే నంటున్నారు.